

మన భానుపుర

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

PND 24NEWS

గురువారం 15 అక్టోబర్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2

శ్రీ మహా చండీ దేవి గా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత





భానుపురి/సూర్యాపేట ప్రతినిధి





దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4 వ రోజు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ చండీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష ధారణ భక్తులకు పూజలతో పాటు చండీ హోమం,రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ చండీ మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకు మార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామునే అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ, శివలింగాకృతిలో దీపోత్సవం నిర్వహించారు.మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశ రావు కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు బేలిదే అశోక్ ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు సహాయ కార్యదర్శి దేవరశెట్టి సోమయ్య, సభ్యులు బ్రాహ్మణపల్లి మనోహర్ గుప్త, మహంకాళి ఉపేందర్ ,కక్కిరేణి పద్మ, తెడ్ల పల్లవి అలంకరణ భక్తులు కక్కిరేణి మురళీకృష్ణ , ప్రొద్దుటూరి నాగప్రసాద్ భక్తులు తెడ్ల ప్రభాకర్ బ్రాహ్మణపల్లి నాగమణి,ఓరుగంటి కనకరత్నం, విజయ లక్ష్మి,కవిత, రమాదేవి,రాజు,ధనలక్ష్మి,అర్చకులు అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శమీపూజ వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు ఆహ్వానం



భానుపురి/సూర్యాపేట టౌన్

ఈ నెల 20 మంగళ వారం రోజున విజయదశమి సందర్భంగా సూర్యాపేట పట్టణం లోని జమ్మి గడ్డలో గల జిల్లా పరిషత్ కార్యాలయంలో సూర్యాపేట మున్సిపాలిటీ సహకారంతో శ్రీ సంతోషిమాత దేవాలయం ఆధ్వర్యంలో జరుగు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సి.హెచ్ . హనుమంత రెడ్డి కి సంతోషిమాత దేవాలయం అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్ ఉత్సవ నిర్వాహకులు గోపారపు రాజు ఉపాధ్యక్షులు బెలిదే అశోక్ ,సభ్యులు బ్రాహ్మణపల్లి మనోహర్ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తము కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ గౌసుద్దీన్ లు ఉన్నారు.

ఇరిగేషన్ జిల్లా కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



-వేడుకలను ప్రారంభించిన ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, ఎస్ ఈ శ్రీనివాస్

భానుపురి/సూర్యాపేట



తెలంగాణ పూల పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ శాఖ సీఈ నాగభూషణం, ఎస్ ఇ శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో టీ జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను వారు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ ఆవశ్యకతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేట బతుకమ్మ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు ందని టీజీవోస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మహిళా ఉద్యో గులు ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆడి సందడి చేసి అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్ర మంలో ఈ ఈ యాదగిరి, సత్యనారాయణ, రామ్ కిషోర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్య దర్శి భూక్య పాండు నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రమేష్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, రవి కిషన్, గోవిందరాజులు, సుస్మిత, సునీత, సువర్ణరేఖ, రామకృష్ణ ,హరికృష్ణ, నవీకాంత్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ ధరావత్ స్వప్న, జాయింట్ సెక్రటరీ మల్సూర్, ఈసీ మెంబర్ ఉమామహేశ్వర్, ఏఈఈలు మమత, సుస్మిత,భవాని, హారిక, శృతి, సుజాత, సంధ్య, రుబీనా, కీర్తి, భవాని, కీర్తి, మానస, సరిత, అధ్యక్షులు వెంకన్న , సీనియర్ అసిస్టెంట్వి ప్రకాష్, కృష్ణ, జయలక్ష్మి, మానస, జానకి, రజిత, బాలు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే తప్పుడు ఆరోపణలు

భానుపురి/సూర్యాపేట టౌన్

స్థానిక రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం సరఫరా చేయాలనే లక్ష్యంతో 2021లో వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించామని ఆ పరిశ్రమ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్ తెలిపారు. మిల్లులో ఎలాంటి లోపాలు లేకుండా సేవలు అందించామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో వజ్రా రైస్ ఇండస్ట్రీస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు, నాలుగు నెలలుగా సివిల్ సప్లైస్, విజిలెన్స్, పోలీసు శాఖల ద్వారా తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేసి కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

-హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి

మిల్లును అడ్డుకోవడం లేదా సీజ్ చేయడం విషయంలో అధికారుల చర్యలను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించామని ప్రతినిధులు తెలిపారు. ఈ వ్యవహారంలో హైకోర్టు తదుపరి చర్యలు, పెనాల్టీలకు సంబంధించి ఆదేశాలు జారీ చేసిందని, వాటికి సంబంధించిన ప్రతులను అధికారులకు అందజేశామని వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరి ంచాలని కోరారు.

-రైతులు, కార్మికుల ప్రయోజనాలు కాపాడాలి

మిల్లులో కొనుగోళ్లు నిలిచిపోవడం వల్ల రైతులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడటంతో పాటు, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు దళారులకు ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని విమర్శించారు.

-ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తాం

హైకోర్టు ఆదేశాల ప్రకారం వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌లో తిరిగి ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తున్నట్లు ప్రతినిధులు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాలు, కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని వారు కోరారు.



కార్యక్రమంలో ఆయన వెంట చాంద్ పాషా, అడ్వకేట్ రాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, రఘు మోహన్, కోటి, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధన ఆధ్వర్యంలో బతుకమ్మ ఆటపాట వేడుకలు





భానుపురి/సూర్యాపేట టౌన్

కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి 65 సమాంతరంగా సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయగా బుల్లెట్ రైలు రూటు మార్చిన పాలకులపై నిరసన వ్యక్తం చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన దీక్షలో భాగంగా బుధవారం భారీ బతుకమ్మ ఆటపాట వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలకు బదులు బుల్లెట్ ట్రైన్ రాకుండా చేస్తున్న పాలకుల కుట్రలు ఎండ కడుతూ పాటలు పాడుతూ సదలచెరువు ట్యాంక్‌బండ్ వద్ద భారీగా మహిళలు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిం చారు. దీక్ష శిబిరం వద్ద మహిళలు రంగురంగుల పూలతో పేర్చిన బతుక మ్మలను ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఆటపాటలతో ఉత్సా హంగా వేడుకలు నిర్వహిం చారు. సంప్రదాయంగా నిర్వహించే బతుకమ్మలను పెద్ద ఎత్తున మహిళలు నిరసన పాటలతో కొనసా గుతుండగా ట్యాంకుబండ్పై వాకింగ్ కోసం వచ్చిన వందలాదిమంది ఈ బతుకమ్మ ఆటలను వీక్షించారు. బుల్లెట్ ట్రైన్ పక్కదోవ పట్టించే పాలకులపై ఉద్యమం కొనసాగించాలని ముక్తకం ఠంతో నినాదాలు చేశారు. వీరితోపాటు ఐదవ రోజు బతుకమ్మ లాడేందుకు పట్టణ ఆర్యవైశ్య మహిళలు బతుకమ్మలతో వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. దాంతో ట్యాంకు బండ్ బుల్లెట్ ట్రైన్ నినాదాలతో హోరె త్తింది.అనంతరం బతుక మ్మలను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేసి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

శ్రీ వేదంత భజన మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



భానుపురి /సూర్యాపేట కల్చరల్

జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరం వద్ద దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలను ఆడుతూ పాడుతూ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్య క్షులు రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతు కమ్మ అని ప్రకృతి సిద్ధంగా లభించే వివిధ రకాల పూలతో పేర్చి గౌరమ్మను పూజించడం గొప్ప సంప్రదాయమన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలను ప్రతిబింబించేలా ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలోశ్రీ వేదాంత భజన మందిరం ఆలయ కమిటీ సెక్రటరీ నకిరేకంటి రాజశేఖర్, అర్చకులు సింగరాచార్యులు, రాఘవా చార్యులు, సోమ అశోక్, సోమ సుమన్ ఓరుగంటి చంద్రశేఖర్, వరగాని వెంకన్న, షీలా శంకర్, కక్కిరేణి రామ్మూర్తి, రాచర్ల ప్రేమలత, నకరికంటి హైమావతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు

నేనావత్ బాలు నాయక్ ను కలిసిన సర్వోత్తమ్ రెడ్డి



భానుపురి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ను నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

గంజాయి, డ్రగ్స్ నిర్మూలపై బుర్రకథ కళా ప్రదర్శన





భానుపురి /సూర్యాపేట

గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని సామాజిక కార్యకర్త తెలుగు ఉపాధ్యాయుడు రాచకొ ండ ప్రభాకర్ సూచించారు.సూర్యా పేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల గ్రామంలో బుధవారం ప్రభాకర్ ఆధ్వర్యంలో బుర్రకథ కళా రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా. గంజాయి ద్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, ఆర్థిక సామాజిక మానసిక నష్టాలను వివరిం చారు ద్విచక్ర వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. అదేవిధంగా కారు నడిపేవారు విధిగా సీటు బెల్టు ధరించాలని రహదారి నిబం ధనలను పాటించాలని తెలిపారు. గంజాయి ద్రగ్స్ మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సమాజంలో వాటి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా నియ మాలు పాటించి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గోరంట్ల ప్రజలకు గంజాయి, డ్రగ్స్ కు సంబంధించిన అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధా న కథ కుడు గా రాచకొండ ప్రభాకర్, వంత లుగా నారాయణ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

సైబర్ మోసాల నివారణకు ప్రజలను ఉండాలి





భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సైబర్ మోసాల నివారణకు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రత కల్పించాలని, పోలీసు సేవలు అందించడంలో ఆలస్యం చేయొద్దు అని జిల్లా ఎస్పీ కె. నర్సింహ పోలీస్ అధికారులను ఆదేశిం చారు. బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాల యంలో కోదాడ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారు లతో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, నేరస్తులకు శిక్షలు పడేలా తీసుకో వాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భం గా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించాలని, పోలీస్ సేవలు అందించ డంలో ఎలాంటి ఆలస్యం చేయవద్దని సూచించారు. సామాజిక అంశాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలన్నారు. కేసుల దర్యాప్తులను ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేసి, నిర్దేశించిన సమయంలోనే కోర్టులకు పంపించాలని ఎస్పీ సూచించారు. దర్యాప్తు సమయంలో సాక్ష్యాధా రాలను పక్కాగా సేకరించి, నమోదు చేయాలని, కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. నేరాల నియం త్రణతో పాటు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచే యాలని తెలిపారు. దొంగతనాల నివారణలో భాగంగా బ్యాం కులు, ఏటీఎంలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్టం చేయాలని, బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిఘా పెంచాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు, భౌతిక దాడులు, మద్యం మత్తులో వాహనాలు నడ పడం వంటి ఘటనలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బహిరంగ ప్రదే శాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని తెలిఎ —రు. పట్టణాల్లో న్యూసెన్స్ సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బం దులు కలిగించే వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్లపై ఆక్రమణలను అరికట్టి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచి, సమాచారం సేకరించాలని, వాటికి పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశిం చారు. అవసరమైన చోట బైం డోవర్ చర్యలు చేపట్టి అసాంఘిక కార్యకలా పాలను అరికట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావే శంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివకుమార్, క్లూస్ టీం ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు శివశంకర్, చరమంద రాజు, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ లింగం, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ అయోధ్య వాసవీ ట్రస్ట్ కు అండగా ఉంటాం



భానుపురి/ హైదరాబాద్

అయోధ్య పర్యటనలో భాగంగా అయోధ్య ఎమ్మెల్యే , ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ శాసనమండలి పక్ష విప్ శ్రీ వేద్ ప్రకాష్ గుప్త ని మర్యాద పూర్వ కంగా కలిసిన అయోధ్య వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె, గౌరవ అధ్యక్షులు జక్కా నాగభూషణం గారు, ఐ ఆర్ ఎస్ రిటైర్డ్ నాలం పూర్ణచందర్రావు . ఈ సందర్భంగా అయోధ్య ఎమ్మెల్యే వేద్ ప్రకాష్ గుప్త మాట్లాడుతూ, గత రెండు సంవత్స రాలుగా అయోధ్యలో నిత్యాన్న సత్రం నడుపుతున్న ట్రస్ట్ చైర్మన్ హరినాథ్ గుప్త ను అభినందించారు. శ్రీ అయోధ్య వాసవీ ట్రస్ట్ కు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. ఏ అవసరమున్నా తనను కలవాలనీ, పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

కేతావత్ శంకర్ నాయక్ ను కలిసిన సర్వోత్తమ్ రెడ్డి



భానుపురి/హైదరాబాద్

హైదరాబాద్ లో శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ ను నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

నేతి విద్యాసాగర్ ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి

శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ ను నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

భూక్య మురళీ నాయక్ ని కలిసిన సర్వోత్తమ్ రెడ్డి

భానుపురి

మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళీ నాయక్ ను నల్లగొండ--ఖమ్మం--వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలు, ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రాడ్యుయేట్ ఓటర్లను సమన్వయం చేసుకోవడం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు.

బ్యాంక్ అధికారులు భద్రతను బలోపేతం చేయాలి

భానుపురి /సూర్యాపేట

బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు సహా ఆర్థిక లావాదేవీలు నిర్వహించే ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ బ్యాంకు అధికారులకు సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించి, బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రజలు తమ కష్టార్జిత సొమ్మును భద్రపరుచుకునే బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించడం ఎంతో ముఖ్యమని డీఎస్పీ పేర్కొన్నారు. ఖాతాదారుల నగదు, ఆస్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్యాంకు అధికారులు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరగాళ్లు ఏటీఎం కేంద్రాల్లో, బ్యాంక్ ల్లో చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక పరికరాలతో కూడిన కిట్లను చిన్న సూట్‌కేసుల్లో తీసుకువచ్చి, సాధారణ వ్యక్తులుగా ఏటీఎం కేంద్రాల్లోకి, బ్యాంక్ లోకి ప్రవేశించి, అతి తక్కువ సమయంలో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదును అపహరిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద కదలికలు గుర్తించినప్పుడు వెంటనే అప్రమత్తం చేసేలా అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బ్యాంకుల్లోకి అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించినప్పుడు, ఆయుధాలతో ఎవరైనా వచ్చినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం అందేలా సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకుల వద్ద అనుమానాస్పద శబ్దాలు, కదలికలు లేదా ఇతర అసాధారణ పరిస్థితులు గుర్తించిన వెంటనే బ్యాంకు అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.నైట్ పెట్రోలింగ్‌లో ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద తనిఖీలు.. పోలీసు శాఖ రాత్రి గస్తీలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. నైట్ పెట్రోలింగ్‌లో భాగంగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు తదితర ప్రతి ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద భద్రతా పరిస్థితులను పర్యవేక్షిస్తూ, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సంస్థల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని తెలిపారు. బ్యాంకు అధికారులు కూడా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాత్రివేళ బ్యాంకుల వద్ద అవసరమైన భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సెక్యూరిటీ సిబ్బందికి బ్యాంకు అధికారుల ఫోన్ నంబర్లతో పాటు స్థానిక పోలీసుల సంప్రదింపు నంబర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.నగదు రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు.. బ్యాంకుల నుంచి ఏటీఎం కేంద్రాలకు, ఇతర బ్యాంకులకు నగదును తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. నగదు రవాణాకు ముందు బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారేమో గమనించాలని, నగదు తరలింపు సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బ్యాంకు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక పోలీసులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు.



ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలి.. సైబర్ నేరాల నివారణకు బ్యాంకు అధికారులు ఖాతాదారులకు అవగాహన కల్పించాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. అత్యాశ, అవగాహన లోపంతో ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్లు అపరిచితులకు వెల్లడించవద్దని సూచించారు.బ్యాంకుల్లో అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, ఖాతాదారులకు తరచూ సూచనలు ఇవ్వాలని కోరారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు కనకరత్నం, రహిముద్దిన్, పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసిలో 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

- నల్లగొండ బ్రాంచ్-1, 2 లలో ఐసీఈయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు

భానుపురి/నల్లగొండ,

ఎల్ఐసిలో 1996 నోటిఫికేషన్ ద్వారా నియామకాలు పొందిన ఓపెన్ మార్కెట్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఐసీఈయూ సికింద్రాబాద్ డివిజన్ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లగొండ బ్రాంచ్-1,2ల వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 1996 నోటిఫికేషన్‌లోని నిబంధనల ప్రకారం నియమితులైన వారందరికీ పాత పెన్షన్ వర్తిస్తుందని, జీఓ ఎంఎస్ 57 ద్వారా కొన్ని విభాగాల్లో దీన్ని అమలు చేస్తున్నప్పటికీ, 1996 బ్యాచ్ ఉద్యోగులకు కూడా ఈ హక్కును వర్తింపజేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ పెన్షన్ ఉద్యోగుల భవిష్యత్తు భద్రతకు, పదవీ విరమణ అనంతర గౌరవప్రదమైన జీవితానికి ఎంతో కీలకమైన అంశమని స్పష్టం చేశారు. 1996 బ్యాచ్ ఓపెన్ మార్కెట్ ఉద్యోగుల న్యాయమైన ఆకాంక్షలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన న్యాయం చేయించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ నేపథ్యంలో పాత పెన్షన్ సాధన కోసం చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి క్లాస్-వన్, క్లాస్-టూ ఆఫీసర్ల సంఘం అలాగే ఏజెంట్ల యూనియన్లు తమ పూర్తి సంఘీభావం ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో ఐసీఈయూ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, ఐతగోని లక్ష్మీనారాయణ, పల్లపు లింగయ్య, లెల్లెల శ్రీనివాస్, ఎరుకల యాదగిరి, ఎస్. యాదగిరి, ఎస్. సందీప్, దేవగిరి అంజయ్య, ఎం. రామకృష్ణ, పి. గోపికృష్ణ, కె. వెంకటేశం, వింజమూరి శ్రీనివాస్, పి. శ్రీకాంత్, ఎల్. రామకృష్ణ, బి. సుధాకర్, ఎన్. రామకృష్ణ తదితరులు పాల్గొనగా క్లాస్-1, క్లాస్-2 అధికారులు వంశీకృష్ణ రెడ్డి, కాంచన, లియాంక, వెంకటేశ్వర్లు, ఎల్ఐసి ఏఓఐ రాష్ట్ర నాయకులు బి. రామలింగం, నలపరాజు సైదులు, లియాఫీ నాయకులు ఈదులకంటి యాదయ్య, ఏజెంట్లు చొక్కారపు విజయకుమార్, మాచర్ల సైదులు, నాగార్జున మహేశ్వరి, సోమవరపు పద్మావతి రాములు, అంకురి పృథ్వీరాజ్, కొయ్యాడ రాజు, మనోహర్, శివ, నరేష్, మమత తమ సంఘీభావం తెలిపారు. అదేవిధంగా నల్లగొండ బ్రాంచ్-2 లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీఈయూ అధ్యక్షులు ఏ. కరుణాకర్, కార్యదర్శి సి.హెచ్. రమేష్, వి. శ్రీనివాస్, పెద్ది రమేష్, ఏ. యాదగిరి, చంద్రమోహన్, ఆఫీసర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొనగా.. బ్రాంచ్ మేనేజర్ ఆర్. లక్ష్మి, గోపాలకృష్ణ, శ్రీవల్లి మేడం తదితరులు కూడా పాలుపంచుకున్నారు.



యాపాల వెంకట్ రెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఘననివాళులు



భానుపురికట్టంగూర్, :

మండలంలోని యరసానిగూడెం గ్రామానికి చెందిన యాపాల వెంకట్ రెడ్డి అకాలమరణం చెందారు. ఆయన మృతి పట్ల నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం వెంకట్ రెడ్డి భౌతికకాయం వద్దకు చేరుకుని పార్థివదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, ఎరసానిగూడెం సర్పంచ్ ఆకిటి శంకర్, మాజీ సర్పంచ్ సిరిగిరి శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆకిటి వెంకన్న, ముప్పిడి సింహాద్రి, శ్రీరామోజు సత్య నారాయణ చారి, ఆకిటి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ కాలువ పునరుద్ధరణకు రూ.125.45 లక్షలు డి ఎం ఎస్ టీ నిధులు మంజూరు చేస్తాం



-జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి

భానుపురి/ యాదాద్రి భువనగిరి:

చెరువులకు నీటి సరఫరా పునరుద్ధరించి రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించడమే లక్ష్యంమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం, చోళ్లేరు గ్రామ పరిధిలోని కాన్లకుంట చెరువుకు నీటిని అందించే ఫీడర్ కాలువను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫీడర్ కాలువకు గండి పడటంతో చెక్‌డ్యామ్ నుంచి వచ్చే నీరు చెరువులకు చేరకుండా వృథాగా వాగులోకి వెళ్లిపోతున్న పరిస్థితిని పరిశీలించారు. కాలువ పునరుద్ధరణకు అవసరమైన రూ.125.45 లక్షల నిధులను డి ఎం ఎఫ్ టి కింద మంజూరు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట నుంచి వాగు ద్వారా ప్రవహించే నీరు చోళ్లేరు గ్రామంలోని చెక్‌డ్యామ్ నుంచి ఫీడర్ కాలువ ద్వారా ఐదు గొలుసుకట్టు చెరువులకు చేరాల్సి ఉంది. చోళ్లేరు గ్రామంలోని కాన్లకుంట, మర్రిగూడెం గ్రామంలోని దేవతల చెరువు, మహబూబాపేట గ్రామంలోని పటేల్ చెరువు, మోటకొండూరు గ్రామంలోని ఊర చెరువు, చింతల చెరువులకు ఈ కాలువ ద్వారా నీరు అందాల్సి ఉంది. అయితే, ఫీడర్ కాలువ దెబ్బతినడంతో నీరు చెరువులకు చేరకుండా తిరిగి వాగులో కలుస్తూ వృథా అవుతోంది.ఈ ఫీడర్ కాలువ పునరుద్ధరణ ద్వారా చోళ్లేరు, మర్రిగూడెం, మహబూబాపేట, మోటకొండూరు గ్రామాల పరిధిలోని ఐదు గొలుసుకట్టు చెరువులకు నీటి సరఫరా మెరుగువడటంతో పాటు మొత్తం 292.20 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కలగనుంది ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన రైతులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి, ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. రైతుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్, కాలువ పునరుద్ధరణకు అవసరమైన నిధులను డి ఎం ఎఫ్ టి కింద మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనులు పూర్తయితే ఐదు గొలుసుకట్టు చెరువులకు నీరు చేరి, ఆయకట్టు రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగడంతో పాటు భూగర్భ జలమట్టాలు పెరిగే అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్‌కు రైతులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి

-అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

భానుపురి/ యాదాద్రి భువనగిరి:

సంక్షేమ హాస్టల్స్ లో పెండింగ్ పనులను పూర్తి చేసి మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు కల్పించాలని యాదాద్రి భువనగిరి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సంక్షేమ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్య శాఖ అధికారి బిక్షపతి తో కలిసి సమీక్షిం చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లా డుతూ... సంక్షేమ హాస్టల్స్ లో ,పాఠశాలలల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షి తమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసం మైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారం అందించాలన్నారు. తాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్స్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు.పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికా రులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

